క్లుప్తంగా

ధర్మప్రచార వారోత్సవాలు రేపు

యద్దనపూడి: దేవాదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుంచి ప్రచార రథం సోమవారం యనమదల సీతారామస్వామి, వీరాంజనేయస్వామి దేవస్థానం వద్దకు వస్తుందని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర శనివారం తెలిపారు. హైందవ సంప్రదాయం, సంస్కృతి సంప్రదాయాలు, భక్తిభావం పెంపొందించాలనే భావనతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



చెక్కు అందిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

సంతమాగులూరు (అద్దంకి): మండల కేంద్రమైన సంతమాగులూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదు మంజూరైంది. మంజూరైన చెక్కు రూ.90 వేలను రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య శనివారం అందించారు.

విద్యార్థినులకు కాస్మెటిక్స్ అందజేత



కాస్మెటిక్స్ అందిస్తున్న క్లబ్ సభ్యులు

వేటపాలెం: కొత్తపేట ప్రసాద్‌నగర్‌లోగల దొబేరా బాలికల వసతి గృహంలో చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కాస్మెటిక్స్ శనివారం పంపిణీ చేశారు. మామిడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ పుట్టిన రోజు పురస్కరించుకొని రూ.10 వేల విలువగా కాస్మెటిక్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. పోలు దాసు రామకృష్ణ, డి. బాబూరావు, డీవీ సురేష్, జీవై ప్రసాద్, వి. మురళీ కృష్ణ, కరణం శ్రీనివాస బాబు, రాజన్, ఎంవీ రామారావు, శంకర్‌రెడ్డి, రఘుకుమార్, ప్రతాప్, సురేష్ పాల్గొన్నారు.

వర్షంతో హర్షం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరు, యద్దనపూడి మండలాల్లో శనివారం కురిసిన వర్షంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు కొంతమేర ఉపశమనం కలిగింది. యద్దనపూడి మండలంలో శనివారం కురిసింది. ఉదయం నుంచి పడిన వర్షంతో సాగులో ఉన్న పంటలకు ఊరట లభించింది. పలు పంట భూములు పదునెక్కడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్టూరులో మండలంలోని గ్రామాల్లో ఉదయం నుంచి ఒక మోస్తరు వర్షంతో వాతావరణం చల్లబడింది. మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శనివారం కురిసిన వర్షం వల్ల ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న మిర్చి, శనగ, పొగాకు, కూరగాయలు తదితర పంటలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

బల్లికురవ: మండలంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు కె. రవిబాబు తెలిపారు. 56 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు ముసాయిదా ఓటర్ల జాబితాల్లో అందుబాటులో ఉన్నారని కొత్తగా ఓటర్ల నమోదుకు ఫారం 6, తొలగింపు ఫారం 7, పోలింగ్ బూత్ మార్పునకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని.. జనవరిలో తుది జాబితా ప్రకటిస్తామని వివరించారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ప్రభుత్వ పథకాల లబ్ధి వివరిస్తున్న చైతన్య

అద్దంకి రూరల్: సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మండలంలోని కొటికలపూడి పంచాయతీ పరిధిలోని పార్వతి పురంలో నిర్వహించారు. దీనిలో భాగంగా కృష్ణచైతన్య ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేశారన్నారు. వలంటీర్ల ద్వారా ఒకటో తేదీ ఉదయం 5 గంటలకల్లా పింఛన్లు అందజేస్తున్న ఘనత జగన్నకే దక్కుతుందని తెలిపారు. ఇచ్చిన మాటపై వచ్చే జనవరి నంచి 3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదని, ఇతర రాష్ట్రాల సీఎంలు సైతం జగనన్న పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు పన్నిన ప్రజా సంక్షేమం కోసం నిరతరం శ్రమించే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు ఏదురు చూస్తున్నారని చైతన్య అన్నారు. పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, ఎంపీపీ అవిశెన జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో జాప్యం వద్దు



కారంచేడులో గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కారంచేడు: ప్రభుత్వ సహకారంతో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేయడానికి లబ్ధిదారులు, సంబంధిత అధికారులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పి. లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఆయన హౌసింగ్‌డేను పురస్కరించుకొని మండల కేంద్రమైన కారంచేడు అంబేడ్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. గృహ నిర్మాణాలకు ఎందుకు ఆలస్యం అవుతుందో కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ఇన్‌స్పెక్షన్ యాప్‌లో ప్రతి రోజూ మీ పరిధిలోని గృహాలను సందర్శించి వాటి ఫొటోలను ఎప్పటికప్పుడు ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే ఆయా గ్రామాల పరిధిలోని నాడు-నేడు ప్రభుత్వ పాఠశాలల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని నూరు శాతం పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే ఖాశీంసాహెబ్, జగదీశ్వరి, డానియల్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం ఆశ్వీజ మాసం ఆశ్లేష నక్షత్రం అష్టమి తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

19న చినగంజాంలో బైబిల్ పరీక్ష

చినగంజాం: మండల స్థాయి బైబిల్ పరీక్ష ఈ నెల 19న ఆదివారం చినగంజాం అంబేడ్కర్ నగర్‌లోని పెద్ద చర్చి వద్ద నిర్వహించనున్నట్లు క్రిస్మస్ క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు నిర్వహించే బైబిల్ పరీక్షలో విజేతలకు 5 బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 1న అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు 16వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని.. వివరాలకు 9849714691 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆక్రమణల తొలగింపుపై హైకోర్టు స్టే?



బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ, పోలీసులు

బల్లికురవ: స్థానిక నాలుగు రోడ్ల కూడలికి సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్జిన్ లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించే పనులను శనివారం చేపట్టగా హైకోర్టు ఆదేశాలతో బ్రేక్ పడింది. గత ఏడాది డిసెంబర్‌లో ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలకు సంబంధించి మార్కింగ్ ఇచ్చారు. అప్పట్లో నాలుగు రోడ్ల కూడలి నుంచి అద్దంకి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల, కొమ్మాలపాడు- బల్లికురవ- మార్టూరు రోడ్డుకు దక్షిణం వైపునున్న ఆక్రమణలను తొలగించారు. ఇదే రోడ్డులో ఉత్తరం వైపు ఉన్న బహుళ భవనంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉంది. ఖాళీ చేసేందుకు కొంత సమయం ఇవ్వాలని బ్యాంకు అధికారులు గ్రామ పంచాయతీ అధికారులను కోరటంతో ఇంత కాలంగా చేపట్టలేదు. ఇటీవలే బ్యాంకు అధికారులు ప్రత్యామ్నాయ భవనంలోకి వెళ్లటంతో గ్రామ పంచాయితీ సెక్రటరీ బాజీ, 144 సెక్షన్‌తో తొలగింపులు చేపట్టాలని తహసీల్దార్‌కు విన్నవించారు. సంతమాగులూరు సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది పోలీసులు బందోబస్తుతో రాగా.. 11 గంటలకు హైకోర్టు నుంచి ఆక్రమణ తొలగింపు నిలుపుదల చేయాలంటూ తన ఫోన్‌కు మెసేజ్ వచ్చిందంటూ తహసీల్దార్ కె. రవిబాబు ప్రకటించారు. దీంతో ఎక్కడివారు అక్కడ సర్దుకున్నారు. 11 నెలల క్రితం తమ దుకాణాలు కూల్చివేసి తమను నిరాశ్రయులను చేశారని అద్దంకి, కొమ్మాలపాడు రోడ్డులో ఉన్న వ్యాపారులు అసహనం వ్యక్తం చేశారు.

17న జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ట



కర పత్రాలను ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి తదితరులు

చీరాల టౌన్: కొత్తపేటలోని ఓంకార క్షేత్రంలో డిసెంబర్ 17న జరగనున్న జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వాడరేవు శ్రీ రామానంద సరస్వతి స్వామీజీ పిలుపునిచ్చారు. శనివారం వాడరేవులోని లలితానంద ఆశ్రమంలో పీఠాధిపతి రామానంద సరస్వతి చేతులమీదుగా ప్రతిష్ట కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. భక్తులు ఎక్కువగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఓంకార క్షేత్రం ఆలయ పాలక వర్గం ప్రతినిధులు సత్యనారాయణ, రామకృష్ణశర్మ, శ్రీనివాసరావు తదితరులున్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న చైతన్య

అద్దంకి: సోషల్ మీడియాలో పనిచేసే వారంతా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాల గురించి వివరించారు. కాకాని రాధాకృష్ణమూర్తి, జ్యోతి హనుమంతరావు, స్థానిక నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

దాతల ప్రోత్సాహం ఉపయోగించుకోండి



మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ శ్రీనివాసులు

పర్చూరు (చినగంజాం): విద్యార్థులు.. దాతలందిస్తున్న ప్రోత్సాహంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పర్చూరు డిప్యూటీ ఈఓ శ్రీనివాసులు అన్నారు. నాగులపాలెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పి. విశ్వరాణి అధ్యక్షతన 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు చీరాలకు చెందిన పద్మభాస్కర్ ఫౌండేషన్ సంస్థ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి చెరుకూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కె. సునీతా బాయికి రూ. 5 వేల నగదు, షీల్డ్, అదే పాఠశాలకు చెందిన షేక్ షబీనా ద్వితీయ బహుమతి రూ. 4 వేలు నగదు, షీల్డ్, తృతీయ బహుమతి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌కు చెందిన సీహెచ్ రిషితకు రూ. 3 వేల నగదు, షీల్డ్ అందజేశారు. డిప్యూటీ ఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఇచ్చిన బహుమతులను స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఫౌండర్ గంటా అనిల్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకొని మంచి స్థాయికి ఎదగాలని, బాలికల విద్య కుటుంబ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. పర్చూరు మండలంతో పాటు ఇతర మండలాల్లో కూడా బాలికలకు బహుమతులు ఇస్తారని తెలిపారు. ఎంఈఓ పి. వెంకటరామయ్య, మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్, వైఆర్ హైస్కూల్ హెచ్ఎం ఇ. రాజశేఖర్, చెరుకూరు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బెంజిమన్ హనోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



పోలూరులో కషాయం తయారీ విధానాన్ని వివరిస్తున్న ట్రైనర్ అప్పారావు

యద్దనపూడి: విదేశీ పరిజ్ఞానాన్ని వదిలిపెట్టి పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే పంటలో ఉత్తమ దిగుబడులు సాధించవచ్చని జెడ్పీఎస్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు సూచించారు. శనివారం మండలంలోని పోలూరు లో ప్రకృతి వ్యవసాయం విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రసాయనిక మందులను విచక్షణరహితంగా వాడి నష్టపోతున్నారన్నారు.దశపర్ణి కషాయం తయారీ విధానాన్ని వివరించారు.

వరుణుడికి జలాభిషేకం



కొప్పరపాడులో పొలేరమ్మకు జలాభిషేకం

బల్లికురవ: మండలంలోని కొప్పరపాడులో వర్షాలు కురవాలని గ్రామ దేవతలైన పోలేరమ్మ, గంగమ్మ నాభిశిలకు శుక్ర, శనివారాల్లో జలాభిషేకం చేపట్టారు. ఖరీఫ్‌లో మాగాణి భూముల్లో చేపట్టిన వివిధ పంటలన్నీ ఎదుగుదల లేక ఎండిపోతున్నాయని గ్రామ దేవతలనైనా పూజిస్తే వర్షాలు కురుస్తాన్నాయన్న నమ్మకంతో జలాభిషేకం చేస్తున్నట్లు రైతులు వివరించారు. ఆదివారం పోలేరమ్మ ఆలయం వద్ద అమ్మవారికి నివేదించనున్నట్లు తెలిపారు. కాగా రెండు రోజులుగా బల్లికురవ ప్రాంతంలో చిరుజల్లులు కురవటంతో ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తి, కంది,మిర్చి, జూట్, కూరగాయాల పైర్లు జీవం పోసుకున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడులో వేంచేసియున్న పోలేరమ్మ అమ్మవారి దేవాలయంలో శనివారం రైతులు, ప్రజలు వరుణుడి కరుణ కోసం అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. కొద్ది రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ ప్రాంత అన్నదాతలు గ్రామప్రజలతో కలిసి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం గ్రామంలోని వీధులలో పసుపు, కుంకుమ కలిపిన నిండు జలబిందెలతో దేవాలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి 1001 బిందెలతో జలాభిషేకం చేశారు. వరుణ దేవుడు కరుణించి మంచి వర్షాలు కురిపించి పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.



నూతలపాడులో కావడితో నీటిని దేవాలయానికి తీసుకెళుతున్న అన్నదాతలు

మిరప పంట కాపాడుకోండి



మిరప రైతులకు సూచనలిస్తున్న ఉద్యానశాఖాధికారి రవిప్రకాష్ బాబు

పర్చూరు (చినగంజాం): మిరప పంటను రైతులు ప్రస్తుతం ఉన్న బెట్ట పరిస్థితుల నుంచి కాపాడుకోవాలని ఉద్యాన వన శాఖాధి కారి డి. రవి ప్రకాష్ బాబు తెలిపారు. శనివారం పూసపాడు రెవెన్యూ పరిధిలోని పూసపాడు, వంకాయలపాడు గ్రామాల్లోని రైతులను కలిసి మిరప తోటలను పరిశీలించారు. రైతులకు బెట్ట వాతావరణ పరిస్థితుల్లో మిరప సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. బెట్ట పరిస్థితులను అధిగమించి మిరప మొక్కల ఎదుగుదలకు యూరియా 10 నుంచి 20 గ్రాములు, పొటాషియం నైట్రేట్ 2.5 నుంచి 5 గ్రాములు లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒక్కసారి పిచికారీ చేయాలని తెలిపారు. భూమిలో వేసే స్థూల పోషకాలు (నత్రజని, పొటాష్ ఎరువులు) మొక్కలు చేసుకోలేని పరిస్థితి కాబట్టి స్థూల పోషకాల మిశ్రమం(19-19-19)5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

భద్రత నియమాలతో ప్రమాదాలు దూరం



ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఒన్‌టౌన్ సీఐ శేషగిరిరావు

చీరాల: ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఒన్‌టౌన్ సీఐ పి.శేషగిరి రావు అన్నారు. శనివారం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నో యాక్సిడెంట్ డే సందర్భంగా పట్టణ పరిధిలో తిరిగే ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపినా, ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణీకులను ఎక్కించుకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై సాల్మన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

Paper Publication (Substituted Service)
FORM NO.14 [See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayan Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No.170 of 2023 in OA No.1228 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Balineni Umamaheswara Rao & Others.

To
(CDR 2) Sri Durga Cold Storage Pvt. Ltd., Uppugunduru Village, Nagula Uppada Lakshmi Puram, 1st Mandalam, Parakam District-523186.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM** in OA/1228/2018 an amount of Rs 10,09,462/-(Rupees Ten Lakhs Nine Thousand Four Hundred Sixty Two Only) along with pendentellite and future interest @10.50% p.a. with half yearly rests from 08/11/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **21/11/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 10/10/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

PAPER PUBLICATION (Substituted service)

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

FROM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.16 of 2020 in OA No.845 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Kota Rajayam & Others
To

(CD-2) M/s Ravi Rangaiah Cold Storage Pvt. Ltd.,
Rep by its Managing Directors/ Authorized Signatories, Naguluppala padu Village & Mandalam, Prakasam District.

(CD-3) Ravi Hari Babu, S/o Ravi Rangaiah,
D.No.3-66, Pamidipadu, Korisapadu, Prakasam District

Whereas in execution of Recovery Certificate dated 13.03.2020 in O.A. No.845/2018 for Rs.15,68,485/- with future interest @10.50% p.a. with half yearly rests from 26.06.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

Item No.1 (Doc. No.162/2008): Schedule-1: All the land an extent of Ac. 0-32 cents in S.No.591/5 & 6, Situated at naguluppalapadu village & Panchayat, within the limits of Sub Registrar of Ammanabrolu, Prakasam District and **Bounded by: East** : Land belongs to Tokala Aruna; **South** : Land belongs to Vendee; **West** : Land belongs to Polineni Srinivasa Rao, S/o Venkata Subbaiah; **North** : R & B road leads to B.Nidamanuru from Naguluppalapadu.

Schedule-2 : All the land an extent of Ac.0-69 Cents in S.No.597/6, Situated at naguluppalapadu village & Panchayat, within the limits of Sub Registrar of Ammanabrolu, Prakasam District and **Bounded by: East** : Land belongs to Vendee from Sk. Mastan Bee; **South** : Donka belongs to Government; **West** : Land belongs to Vendee from Sanaila Narayanamma; **North** : Land belongs to Tokala Aruna, Polineni Srinivasa Rao and Vendee

Item No.2: (Doc. No.163/2008): All the land an extent of Ac.0-57 Cents in S.No.597/7, Situated at Naguluppalapadu Village & Panchayat, within the limits of Sub Registrar of Ammanabrolu, Prakasam District and **Bounded by: East** : Land belongs to Tokala Aruna **South** : Donka belongs to Government **West** : Land belongs to Vendee from Mallela Venkayamma **North** : Land belongs to Tokala Aruna and Land belongs to Mallela Venkayamma

Item No.3: (Doc. No.164/2008): All the land an extent of Ac.0-69 Cents in S.No.597/5, Situated at Naguluppalapadu Village & Panchayat, within the limits of Sub Registrar of Ammanabrolu, Prakasam District and **Bounded by: East** : Land belongs to Vendee from Mallela Venkayamma **South:** Donka belongs to Government **West** : Land belongs to Kalluri Shesayya **North** : Land belongs to Polineni Srinivasa Rao, S/o. Venkata Subbaiah

Item No.4: (Doc. No.559/2007): All that vacant site measuring an extent, of 200 Sq.yds or 167.23 sq mts, covered east side in Plot No.19, in Ac. 1-89 cents out of Ac.4--45 Cents, coverted by D.No.192/b, situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : Plot No.20 **South** : Plot No.14 **West** : west side of Plot No.19, **North** : 25 feet wide road

Item No.5: (Doc. No.560/2007): All that vacant site measuring an extent of 500 Sq.yds or 418.06 Sq.mts, covered by Plot No.9, in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : Donka belongs to Government **South** : Plot No.8, **West** : Plot No.10, **North** : 25 feet wide road

Item No.6: (Doc. No.561/2007): All that vacant site measuring an extent of 500 Sq.yds or 418.06 Sq. mts, covered by Plot in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : Donka belongs to Government, **South** : Plot No.13 **West** : Plot No.19 **North** : 25 feet wide road

Item No.7: (Doc. No.562/2007): All that vacant site measuring an extent of 500 Sq.yds or 418.06 Sq. mts, covered by Plot No.21, in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : Donka belongs to Government **South** : 25 feet wide road, **West** : Plot No.22, **North** : Land belongs to vendee purchased today from the vendor i.e. D. Siva Prasad

Item No.8: (Doc. No.563/2007): All that vacant site measuring an extent of 173 Sq.yds or 144-65 Sq. mts, covered west side in Plot No.16, in Ac. 1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No. 192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Pedakakani, Guntur District and **Bounded by: East** : East side part in Plot No.16, **South** : 25 feet wide road, **West** : Land belongs to Abdul Sattar Saheb **North** : Plot No.17

Item No.9: (Doc. No.564/2007): All that vacant site measuring an extent of 304 Sq.yds or 254.18 Sq.mts, in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.183, 192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : no boundary, **South** : Plot no.21 some extent and some extent of Plot No.22, 23 & 24 **West** : Land belongs to Abdul Sattar Saheb, **North** : Land belongs to Abdul Kareem Saheb

Item No.10: (Doc. No.566/2007): All that vacant site measuring an extent of 202 Sq.yds or 168-90 Sq.mts, covered east side in Plot No.3 & 4, in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : Plot No.2, **South** : Land belongs to Abdul Sattar Saheb **West** : west side part in Plot No.3 & 4 **North** : 25 feet road

Item No.11: (Doc. No.567/2007): All that vacant site measuring an extent of 150 Sq.yds or 125.41 Sq.mts, covered by Plot No.15, in Ac.1-89 cents out of Ac.4-45 Cents, covered by D.No.192/b, Situated at Namburu Village & Panchayat, within the limits of Sub Registrar of Pedakakani, Guntur District and **Bounded by: East** : east side part in Plot No.15, **South** : 25 feet wide road, **West** : Plot No.16, **North** : Plot No.18

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 10th October, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU), Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam